విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 18, అక్టోబరు 2024 | 8 పేజీలు

చిరుత సంచారం.. భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని చిట్లూరు. బండపల్లి పంచాయితీ పరిసర ప్రాంతాలలో గురువా రం చిరుత పంట పొలాలలో సంచరించడంతో ఆ గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మేకలు ఆవులు గొర్రెలు బర్రెలు మేతకు తీసుకువెళ్లా లంటే కాపర్లు భయభ్రాంతులకు గురవుతున్నారు. రైతులు తమ పొలం వద్దకు వెళ్లాలన్న భయభ్రాంతులకుగురి అవుతున్నారు. చిరుత మొదటిగా లక్కిరెడ్డి పల్లి మండలం మద్ది రేవుల వంక సమీపంలోని మామిడి తోటలోకనిపించిందని రైతులు తెలిపారు. చిరుత తిరిగి రామాపురం మండలం బండపల్లి. చిట్లూరు. ఏకిలపల్లి. గ్రామాలలో చంచరిస్తుందని కాపర్లు ఆవేద న వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చిరుతను బంధించాలని కోరుతున్నారు.

కుత..కుత.. ఉడుకుతున్న కూరగాయల ధరలు

- భారీగా పెరిగిన నిత్యవసర సరుకులు
- అధికారుల పర్యవేక్షణ శూన్యం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో కూరగాయల ధరలు కుతకుత ఉడికిపోతున్నాయి. నిత్యవసరాల ధరలు అమాంతం పెరిగిపోయాయి. సామాన్య మధ్యతరగతి ప్రజలు సరుకులు కొనుగోలు చేయాలంటనే భయపడుతున్నారు. వ్యాపారుల విష్టారాజ్యంగా ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు ఫలితంగా జనం నిత్యవసర సరుకులు కూరగాయల ధరలు కొనుగోలు చేయలేక ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామాన్యులకు పప్పన్నం కష్టమే: జిల్లాలో గత ఎనిమిది నెలలకు పైగా కందిపప్పు ధరలు దిగి రావడం లేదు పప్పు ధాన్యాల కొరత నేపథ్యంలో ధరల నియంత్రణలోకి రావడం లేదు. కిలో కంది బేడలు రూ.165, రూ. 170 పలుకుతుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డులకు అర కోరగానే కందిపప్పు సరఫరా చేశారు. దీంతో పేదలు పప్పన్నం తినలేని పరిస్థితులు నెలకొన్నాయి. వంటనూనెలో జనాన్ని పెబ్బేలితిస్తున్నాయి. గత 20 రోజులుగా ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గత వారం రోజులుగా పామ్ ఆయిల్ లీటర్ పై 15, ప్రొద్దుతిరుగుడు నూనెపై 10 నుంచి 15 రూపాయల వరకు పెరిగింది విదేశీ దిగుమతులపై కేంద్రం 20 శాతం సుంకం ఇదించడంతో 20 రోజుల కిందట ఆయిల్ కంపెనీల ధరలు పెంచాయి. దీంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి అమ్ముతున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఆయిల్ కంపెనీల పరిమాణం తగ్గించి 800, 850, 910 గ్రాములు ఇలా వివిధ రూపాల్లో పాకెట్లను మార్కెట్లో విక్రయిస్తున్నారు. పరిమాణం తగ్గించి అమ్మకాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదున.

వెలుల్లి కొనలేం: వెల్లు ల్లి ధరలకు రెక్కలు వచ్చాయి. కిలోరూ 400 పలుకుతోంది. సెప్టెంబర్ లో కిలో 200 నుంచి 250 ఉండగా నెలకి రెండింతలు అయింది. వాస్తవానికి క్వింటా 20వేల నుంచి 25 వేలకు హోల్సేల్ వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఆ లెక్కన కిలో 200 నుంచి 20050 పలుకుతుంది. మార్కెట్లో మాత్రం వెల్లుల్లి రెండు రకాల ధరలు కిలో 340 నుంచి 400 రూపాయల అమ్ముతున్నారు. వృర్థపరాలు వంటనూనెలకు తోడు మేమేమి తక్కువ కాదన్నట్లు కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. అటు బహిరంగ మార్కెట్లో ఇటు రైతు బజార్లలో ధరలు బగ్గు -4లో

బియ్యం ధరలకు రెక్కలు...

అన్నమయ్య జిల్లాలో మార్కెట్లో మసూరి బియ్యం 25 కిలోల పాకెట్ 1700 ఉంది. ఈ లెక్కన పరిశీలిస్తే కిలో రూ. 68కి విక్రయిస్తున్నారు. గతంలో కిలో 50 ఉండగా ప్రస్తుతం కిలోపై 14 నుంచి 18 రూపాయలు పెరిగింది.

కడప నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎన్.మనోజ్ రెడ్డి బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలకసంస్థ కమిషనర్ గా మనోజ్ రెడ్డి గురువారం బాధ్యతల స్వీకరిం చారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధికి పరుగులు పెట్టిస్తామని తెలిపారు. గతంలో పలమనేరు ఆర్డీవోగా పనిచేస్తూ బదిలీపై కడప నగరపాలక సంస్థ కమిషనర్ గా వచ్చానని ఆయన తెలిపారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపా యాలు కల్పించ దంలో, అభివృద్ధి పనులను చేపట్టడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న అధికారుల పనితీరు బాగుం దని గతంలో పనిచేసిన కమిషనర్ చెప్పాడని తెలిపారు. నగరపాలక సమస్యలపై అవగాహన ఉందని ఇంకా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి వాటిని పరిష్కరిస్తామన్నారు. కలెక్టర్, మేయర్, ఎమ్మెల్యే, కార్పోరేటర్లు నగరపాలక అధికారు లు, సిబ్బంది సహకారంతో ముందుకెళతామన్నారు. కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మనోజ్ రెడ్డికి పలు విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పూలబుకెలు, మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ సురేష్ బాబును ఆయన ఛాంబర్ లో కలిశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, ఈఈ ధనలక్ష్మి, ఆర్ ఓ లు కన్న య్య, భాస్కర్ గౌడ్ , ఏసిపి నాగేంద్ర, శివకుమార్ , మేయ ర్ సిసి విశ్వనాథ్ రెడ్డి , మేనేజర్ షకీల్ అహ్మద్, సూపర్డెం ట్ షరీఫ్, కనకరాజు, రవిబాబు, కిషోర్ , రాజశేఖర్, లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

హత్యరాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన చమర్తి

విశాలాంధ్ర -రాజంపేట: పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని,గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని,ఇదే నినాదంతో ముందుకు వెళ్తోంది ఏపీలో కూటమి సర్కార్.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు, సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి.. పల్లెల్లో అసలైన పండుగ వాతావర ణం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందని, గ్రామాల అభివృద్ధికి కీలక అడుగు వేసింది చంద్రబాబు ప్రభుత్వం అని అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం ప్రముఖ శైవ క్షేత్రంగా పేరు పొందిన అత్యరాలలో రూ కోటి 52 లక్షలతో అభి వృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు -4లో

వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్య గా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట రామాలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి హాజరైన భక్తులు తన్మయంతో తిలకించారు. రాములోరి కళ్యాణం సంబంధించి ముందుగా భగవత్ విజ్ఞాపనం సభ అనుజ్ఞ లోక కళ్యాణం కోసం సంకల్పం చేయిం చారు. అనంతరం పుణ్యాహావాచనం తర్వాత రక్షాబంధనం యజ్ఞోప విత ధారణ వర ప్రేశని(కన్యావరణం) మధు పర్కచనం చేశారు. మహా సంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతా రామ చంద్రుల ప్రవచ నాలను చదివారు. రాము లవారి వంశ స్వరూపాన్ని స్తుతించారు. సీతా రాముల తలమీద జీలకర్ర బెల్లం ఉంచి శాస్త్రోక్తంగా కళ్యాణ వేడుక నిర్వహించారు. తర్వాత మంగళాష్టకం చూర్ణిక పటించి మాంగల్ సూత్ర పూజ మంగళ సూత్రధారణ అచ్యుతా రూపనం చేపట్టారు. స్వామి నివేదన వేద స్వస్తి మహాదాశీర్వాచనం తో కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు వీణరాఘవాచార్యులు, శ్రవణ్ కుమార్, పవన్ కుమార్ లు నిర్వహించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ నవీన్ టీటీడీ అధికారులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

యల్లమంద క్రాస్‌లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పీలేరు : కురిసిన అధిక వర్షాలు కారణంగా ముందస్తు వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా, గురువారం పీలేరు పట్టణ యల్లమంద క్రాస్ లో పి. హెచ్.సి తలుపుల వైద్యాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమం లో 23 మంది చిరువ్యాధులకు చికిత్స చేయగా,ఇందులో ఒకరికి డయోరియా, మరియు ఇద్దరికి వ్యాధుల నిర్ధారణ నిమిత్తం రక్తపుతలు సేకరించి అందరికి మందులు మాత్రలు పంపిణీ చేయడమైనది. ఆరోగ్య విద్యలో భాగంగా వ్యాధులు లేని కుటుంబం ఎలా సాధ్యమో, సురక్షిత మంచి నీరు,తాజాఆహారం,తరచూ చేతులు శుభ్రత, పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత శుభ్రత యొక్క ప్రాముఖ్యతను గూర్చి హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అక్కడి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పర్యవేక్షకు లు కుసుమ ఏ.యన్.యం, భార్గవి,ప్రమీల .సి. హెచ్.ఓ చంద్ర కళ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఉచిత కంటి పరీక్షా శిబిరం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు4రోడ్డు లోని ఆదిత్య ఇంజ నీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ మరి యు దృష్టి అగర్వాల్ ఐ హాస్పిటల్ మదన పల్లి ఆధ్వర్యంలో కళాశాలలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ హాస్పిటల్ సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి మరియు కంటి సమస్యలతో బాధపడుతున్నారు వారికి కంటి ఆపరేషన్ కి సంబంధించి సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి మాట్లాడుతూ కంటిచూపు ప్రధానమైనది అని కంటి ఆరోగ్య సమస్యలు త్వరగా తెలుసుకొని లోపాలను సరి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో కొంత మంది విద్యార్థులకు కంటి ఆపరేషన్ అవసరమని అగర్వాల్ హాస్పిట ల్స్ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సతీష్ బాబు, ఎన్ ఎస్ ఎస్ కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, దర్శన్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్షపునీరు నిల్వ ప్రాంతాల్లో పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వర్షాల కారణం గా స్థానిక పుర పాలిక పరిధిలోని సుందరయ్యనగర్ జలమయమైంది. నీరు ఇళ్లలోకి చేరింది. విషయం తెలుసుకున్న ఎన్డీఏ కూటమి నాయకులు తుంగా మోహన్, సంజీవ్, రఫీ, కొండా రెడ్డి కమీషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన కమీషనర్ శేషఫణి కాలనీలోని పలు ప్రాంతాల్లో కూటమి నాయకులతో కలిసి పర్యటించారు. డ్రైనేజీ లోని వ్యర్థాలను తొలగిం చేందుకు వెంటనే చర్యలు తీసుకున్నారు. ఇళ్లలోకి చేరిన నీటిని ట్యాంకర్లతో బయటకు తరలించారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కమీషన ర్ సచివాలయ కార్యదర్శులు రవి, సుమంత్‌లను ఆదేశించారు. కమీషనర్ వెంటనే స్పందించడం పట్ల కాలనీవాసులు అంజి, రమణ, నాగప్ప, మల్లి, వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు.

ఒంటిమిట్టలో 85.6 మిల్లీమీటర్ల భారీ వర్షం

నీట మునిగిన వరి పొలం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడనంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా ఒంటిమిట్ట మండలంలో వర్షాలు కురుస్తున్నాయి. గురువారం నాటికి 85.6 మిల్లీమీటర్ల భారీ వర్షం కురిసింది. 90 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. ఇంకా వర్షాలు కురిస్తే పంట చేతికి వచ్చే ఆస్కారం ఉండదని రైతులు వాపోతున్నారు. పట్లపల్లిలో ఒక ఆవుమృతి చెందిందని తాసిల్దార్ రమణమ్మ తెలిపారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

మద్యం షాపు తొలగించాలని ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో స్టేట్ బ్యాంక్ ఎదురుగా కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం షాపును వెం టనే తొలగించాలని మహిళల విద్యార్థుల విలువ కాపాడాలని స్థానిక మహిళలు లలితమ్మ, భాగ్యమ్మ, సుజాత, మున్ని,సుజాత, కిట్టమ్మ,సుజాత, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,షిర్డి కళాశాల యాజమాన్యం తదితరులు ఎక్సైజ్ శాఖ సిఐ తులసి కి ఫిర్యాదు చేశారు.సిపిఐ,మరియు స్థానిక మహిళలు చేసిన ఫిర్యాదుపై సిఐ ని పాత్రికేయులు వివరణ కోరగా బడి గుడి ఆలోచన చెయ్యకుండా మద్యం షాపు పెట్టారు, క్షేత్రస్థాయిలో మద్యం షాపును పరిశీలించి అ షాపు అక్కడ లేకుండా మార్పిస్తామని సమాధానం ఇచ్చారు.గవర్నమెంట్ మద్యం షాపులలో ఉన్న స్టాక్ అంతటిని పరిశీలించ డానికి అర్ధరాత్రి వరకు టైం పట్టింద న్నారు. పరిశీలించిన పాత స్టాక్ అంతా ప్రభుత్వానికి స్వాదీన పరిచిన తరువాత ఖాళీ అయిన షాపుల్లో కొత్త షాపులు ప్రారంభించడానికి రూము యజమాని అనుమతితో షాపు పెట్టుకోవడా నికి వీలు ఉంటుందన్నారు.షాపు తరలించక పోతే అన్నమయ్య జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్, సూపరింటెండెంట్ దృష్టికి తీసుకుపోయి తరువాత రైల్వేకోడూరు ఎక్సైజ్ శాఖ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిపిఐ నాయకులు జ్యోతి చిన్నయ్య, మహిళలు పాత్రికేయులతో పేర్కొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డు లో వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద వాల్మీకి జయంతి వేడుకలు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నల్లబోతుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో వాల్మీకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.ముందుగా మహర్షి వాల్మీకి మహర్షికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు , పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ శ్రీ రాముడి వాల్మీకి రామాయణమే ప్రధాన ప్రమానుముగా సర్వత్రా అంగీకరింప బడుతుందన్నారు. ఆది కవి వాల్మీకి ప్రార్ధన సాంప్రదాయంగా చాల మంది కవులు స్మరిస్తారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి , వైస్ చైర్మన్ మర్రి రవి ,గోవిందు బాలకృష్ణ , రాంనగర్ కృష్ణ రావు యాదవ్ , శ్రీనివాసు యాదవ్ ,వాల్మీకి సంఘం నాయకులు శ్రీహరి ,నాగరాజు ,గణేష్ , నరసింహ , మణి , రమేష్ , కాశీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో గ్రామాలకు మహర్దశ

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండలం మట్లి గ్రామ పంచాయతీ పరిధిలోని యల్లంపల్లి నుండి బోడిమల్ రెడ్డి గారిపల్లి రహదారికి ఇరువైపులా నున్నటువంటి పిచ్చిమొక్కలు గురువారం ఆ గ్రామ సర్పంచ్ సోమారపు నాగార్జునచారి సొంత నిధులతో జెసిబి యంత్రం సహాయంతో గ్రామస్తులతో కలిపి పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లంపల్లి నుండి బోడిమల్‌రెడ్డిగారిపల్లె వరకు పోయే రహదారి కి రెండు వైపులా పిచ్చిమొక్కలు భారి వృక్షాలు కావడం తో ఆ రహదారి వెంబడి పోయే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు.అంతే కాకుండా మలుపుల దగ్గర ఎదురెదురుగా వచ్చే వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు.అందుకే అక్కడున్న సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు జేసిబితో తొలగింపు కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు రవీంద్రారెడ్డి కనితి వెంకట్ రమణ పుల్లగూర శ్రీనివాసులు పుల్లగూర ధర్మయ్య పుల్లగూర కేశవులు కరచక్క వెంకట్ రమణ పి నాగేశ్వర్ర తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షికి ఘననివాళి

విశాలాంధ్ర-మదనపల్లె:- స్థానిక రాగి మాను సర్కిల్ మరియు వాల్మీకి సర్కిల్ వద్ద గల వాల్మీకి విగ్రహాల కి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం నాయ కులు రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం వాల్మీకి జయంతి ని పురస్కరించుకొని పార్టీ నాయకుల తో కలసి పూలమాలలు వేసి మహర్షి అశ యాలు సాధనకై పనిచేద్దామన్నారు. ఈ సందర్బంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ సంపూర్ణ రామాయణాన్ని లిఖించి శ్రీరాముని గొప్పతనాన్ని దశదిశల వ్యాపిం ప చేసి మానవీయ విలువలను, బంధాలను సజీవంగా ఉంచిన పురుషోత్తముడు, ఆది కవి వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు. తరాలుగా వాల్మీకి బోయలు కులవృత్తులు లేని జాతిగా అనేక రాజ్యులలో సైనికులుగా, పల్లకీలు మోసే బోయ లుగా, పాలేగా ళ్ళు గా కోన సాగుతు వచ్చారన్నారు. ఈ నేపథ్యం లో లో వాల్మీకి బోయలు న్యాయమైన కోర్కెలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి నెరవేర్చాలని కోరారు. అంతే కాకుండా వాల్మీకిల ధైర్య సాహసాలకు ఎయిర్ ఫోర్స్, న్యావీ, మిలటరీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నిమ్మనపల్లి మండలం అధ్యక్షులు ముబారక్, రామసముద్రం మండలం అధ్యక్షులు ఖాదర్ బాషా, నాయకులు మీనా కుమారి, ఈశ్వరమ్మ, నాగరాజు, సోమశేఖర్, రాణి, ఖాసీం, రవి, సమీర్, మహమ్మద్, సమివుల్లా లు పాల్గొన్నారు.

నది పరివాహక ప్రాంతంలో అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - చెన్నూరు : పెన్నా నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ సరస్వతి పేర్కొన్నారు. గురువారం ఆమె పెన్నా నది ప్రాంతాన్ని పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పెన్నా నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని మధ్యాహ్నం 12 గంటలకు 29 వేల క్యూసెక్కులు నీరు ప్రవహిస్తుందని తెలిపారు. సాయంత్రం నదిలో దాదాపుగా 35 వేల క్యూసెక్కులు పైగానే ప్రవహిస్తుందని, ఇంకా నదిలో నీరు పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. కావున పెన్నా నది అనుకుని ఉండే గృహాల వారు కానీ, గ్రామాల వారు కానీ అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు.

ఉల్లి పంట పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిర్రాజుపల్లె, దండుపల్లె, తిప్పలూరు గ్రామాల రైతులు సాగుచేసిన ఉల్లి పంటను గురువారం జిల్లా ఉద్యాన అధికారిని ఎస్. ఎస్.వి. సుభాషిణి పరిశీలించారు. ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రెడ్డయ్య, సహాయక సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలంపిలుస్తోంది

విశాలాంధ్ర - ఖాజీపేట : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే పొలంపిలుస్తోంది కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభించిందని మండల వ్యవసాయ శాఖ అధికారిని నాగ అర్చన పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని త్రిపురవరం, కొమ్ములూరు గ్రామాలలో వారిపంటను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అనుబంధ శాఖలైన ఉద్యాన,ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారురులు, పాల్గొని,రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికసమాచార పరిజ్ఞానాన్ని అందుబాటులో వుండే అంశాలు తెలియపరుస్తూ , తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా ఉండాలని ప్రోత్సాహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ పంటల సస్యరక్షణ చర్యలు గురించి ప్రకృతి వ్యవసాయం లో, కషాయాల ప్రాముఖ్యత తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరయ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య కుమార్ కోఆర్డినేటర్ డాక్టర్ శశికళ శాస్త్రవేత్త పాల్గొన్నారు.



వాల్మీకి జీవితం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర- పీలేరు : ఆదర్శ రామాయణాన్ని అందించిన సంస్కృత ఆదికవి, కవి పితా మహుడు వాల్మీకి జయంతి సందర్భం గా మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారులు వై.లోకేశ్వరరెడ్డి, మరియు బి.పద్మావతమ్మలు ఆయన చిత్రపటానికి పూలమాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయులు జన్మించిన భరత భూమిలో మహనీయుడైన కవిగా ఆదర్శ వంతమైన రామాయణాన్ని అందించిన వాల్మీకి మహా ముని జన్మించడం భారతీయులు పుణ్యఫలమని,ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, అటవికుడుగా అఖండ జ్ఞానసంపాదనను పొంది మహా కావ్యమైన రామాయణాన్ని వ్రాసిన గొప్పకవి యని అన్నారు. ఈకార్యక్రమంలో సి.ఆర్పీలు మురళీధర్ రాజు, కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు.

ధరల భారాన్ని అరికట్టాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- మదనపల్లె: పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల భారాన్ని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టాలని ప్రజా పంపిణీ ద్వారా 16 రకాల నిత్యావసర సరుకులు అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక సంతగేటులోని ఏఐటీయూసీ కార్యాల యంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ పెరిగిన నిత్యవ సర వస్తువుల ధరలు కారణంగా పేద మధ్య తరగతి ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని ధరలు తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన ఆరోపించారు. ,గత ఏడాదితో పోలిస్తే సుమారు 40% ఈ ఏడాది పెరిగినట్లు తెలిపారు . ఉల్లి, టమోటా తదితర డిమాండ్ సరుకులు బ్లాక్ మార్కెట్కు తరలడంతోనే ఈ కొరత ఏర్పడిందన్నారు. గత ఎన్నికల ముందు బీజేపీ ప్రభుత్వం ధరలు అదుపు చేస్తామని, ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తా మని ఇచ్చిన హామీకి విరుద్ధంగా గత బడ్జెట్లో ఆహార భద్రతకు భారీగా నిధులు తగ్గించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకులతో ఓటు బ్యాంకు రాజకీయం

విశాలాంధ్ర- రామసముద్రం: స్థానిక చెక్పోస్ట్ కూడలిలో గురువారం వాల్మీకి కులస్తులు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ గ్రంథ రచయిత వాల్మీకి మహర్షి . జీవితం చిరస్మరణీయమని కొనియాడా రు వాల్మీకులు మన రాష్ట్రంలో పాత 13 జిల్లాల్లో 5 జిల్లాల్లో ఎస్టీలుగా 8 జిల్లాల్లో బీసీలు గా పరిగణింపబడుతున్నారని పేర్కొ న్నారు. గతంలో వైకాపా నాయకులు ఓటు బ్యాంకు కోసం వాల్మీకు లను ఎస్టీ జాబితాలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చి విస్మరించారని తెలిపారు. వాల్మీకులకు జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, మండల విఆర్పిఎస్ మండల అధ్యక్షులు దొడ్డిపల్లి ఆనంద్, కృష్ణంరాజు యాదవ్ స్థానికము రాజేష్ పులకుంట్ల హరిబాబు, తలారి శ్రీనివాసులు , కృష్ణమూర్తి , వెంకటరమణ, దుర్గాప్రసాద్, మెస్త్రి నరసింహులు, చంద్రప్ప , కేశవ, బసప్ప, రామ్మూర్తి, వాల్మీకి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- గాలివీడు: గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండలంలోని నూలివీడు, పందికుంట , కొర్లకుంట పంచాయతీలలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామపంచాయతీలో మొదట విడత కింద సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా 2 కోట్ల రూపాయలతో గాలివీడు మండలంలో 14 పంచాయతీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా గ్రామాలల్లో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చడానికి బోర్లను వేయించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్డీఈ వెంకట రెడ్డి,ఎంపిడిఓ జవహర్ బాబు,పిఆర్జెఈ రాజశేఖర్, సర్పంచ్ లు పార్థసారధి రెడ్డి, మేనక, ఉపసర్పంచ్ పిచ్చయ్య, మాజీ సర్పంచులు ఫరీద్ భాష, నరసింహారెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట శివారెడ్డి, మాజీ సొసైటీ ఉపాధ్య క్షుడు పెద్దు రెడ్డప్పరెడ్డి, టిడిపి నాయకులు ఉదయ్ కుమార్, బసయ్య, నాగేశ్వర, ప్రభాకర్ రెడ్డి,లోకేశ్వర్ రెడ్డి,కృష్ణ ఆంజనేయులు, నాగేశ్వరరావు,వీర రాఘవు లు, శ్రీకాంత్, మల్లి కార్జున, శివ,చిట్టి, మబ్బాషా, చంద్రప్ప, శేషాచలం, హఫీజుల్ల,రెడ్డప్ప రెడ్డి,మీటే నాయక్,మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బద్వేలు : గోపవరం మండల రైతు సేవా కేంద్రం లొ గురువారం సమాచార హక్కు చట్టం,2005 పై మండల స్థాయి అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి జి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్య క్రమం సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది.. వివిధ సెక్షన్స్ ను వివరిం చారు. సెక్షన్6, 7(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు 30 రోజుల్లోపు అడిగిన సమాచారం పూర్తి స్థాయిలో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. సంతృప్తి కలగని సమాచారం ఇవ్వని సందర్భాలలో సమాచార అధికారిపై జరిమానా, క్రమ శిక్షణ చర్యలు తీసుకో వాలి అని సూచించారు.సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు. సమాచార హక్కు చట్టం ప్రకారం కోరిన సమాచారం అందుబాటులో లేకుంటే సంబం ధిత శాఖల అధికారులు కు సదరు దరఖాస్తును బదలా యించ వచ్చును.రిజెక్ట్ చేసిన సందర్భాలలో కారణాలు తెలపాల్సి ఉంటుంది..కావున కోరిన సమా చారం ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత సమాచార అధికారి పై ఉంటుంది.కావున ప్రజలు ఈ సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని అవసరమైన సమాచారాన్ని ప్రభుత్వ అధికారులు, సంస్థలు నుండి పొందగలరు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఓబయ్య, విజయ్ కుమార్, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు,సచివాలయ పంచాయతీ సెక్రెటరీ నిఖిత, సచివాలయం సిబ్బంది బాలకృష్ణ రెడ్డి, రవి, విజయ్, మణిమాల, అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పవిత్ర ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధ పాల్గొన్నారు.

సురేంద్రపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర- పీలేరు : ఎస్సీ కులానికి చెందిన పల్లం సురేంద్రపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని మాలమహానాడు సంఘం పీలేరుకు చెందిన నగరిమడుగు సుభాష్, తుమ్మల ధరణ్ కుమార్ లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా సదుం మండలంలో మాలమహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్ ఆధ్వర్యంలో సదుం పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైటయించి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాల, మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా సదుం మండలం ఊటుపల్లి పంచాయతీ మద్దెల వారిపల్లి గ్రామ నివాసి ఎస్సీ కులానికి చెందిన పల్లం సురేంద్రకు తుమ్మగుంటపల్లి గ్రామానికి చెందిన ఎస్.గంగాధర్ అనే వ్యక్తికి గతంలో భూ సమస్యలు ఉన్నాయి ఈ నేపథ్యంలో పల్లం సురేంద్ర పొలంలో గంగాధర్ అక్రమంగా కంచె వేసిన విషయం తెలిసి ఈ నెల12(శనివారం)న సురేంద్ర తన పొలంలో వేసిన కంచెను తొలగిస్తుం డగా గంగాధర్ కుటుంబ సభ్యులైన గంగాదేవి, అరుణ్ కుమార్, మరియు కూతురు,కోడలు, సురేంద్రను కులం పేరుతో పరుష పదజాలంతో దూషిస్తూ అతనిపై మూకుమ్మడిగా నలువైపుల కర్రలతో దాడి చేసి రక్తస్రావం అయ్యేలా తీవ్రంగా గాయపరచి హత్యప్రయత్నం చేయగా గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అతన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించారు దాడి చేసిన నిందితులపై అదే రోజు సదుం పోలీసులు ఎస్సీ, ఎస్టీ,అట్రాసిటీ కేసు నమోదు చేశారు కేసు నమోదు చేసి 6రోజులు కావస్తున్న ఇంతవరకు డి.ఎస్.పి. విచారణ కాని నిందితులను అరెస్టు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై ధర్నాకు దిగడంతో హుటాహుటిన ఎస్సై షేక్ షావాలి తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మాలమహాల నాయకులతో చర్చించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రెండు రోజుల్లో డి.ఎస్.పి. కేసు విచారణకు వస్తారని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ధర్నా విరమించామని తెలిపారు కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ మండల ప్రెసి డెంట్ దుబ్బా శ్రీకాంత్,మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, మాల మహానాడు పీలేరు మండల ఉపాధ్యక్షులు బద్దె భాను ప్రకాష్, మాలమహానాడు నాయకులు గుర్రం లోకనా థం, మద్దెల హరిబాబు, మద్దెల బాలగంగాధర్, తముకు ప్రభుతేజ, విజయ్ కుమార్, పల్లం వెంకట రమణ, మద్దెల జనార్దన్, అరిపెంట ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూపిసి ద్వారా పంచాయతీ ఆదాయాన్ని పెంచండి

విశాలాంధ్ర - చెన్నూరు : చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా ఎరువులను తయారు చేసుకొని వాటి ద్వారా గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలని జిల్లా ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. గురువారం చెన్నూరు, కొండపేట లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ సంపద తయారీ కేంద్రాలలో వానపాములను అభివృద్ధి చెందే విధంగా తయారు చేసుకోవాలని ఆ ఎరువులను రైతులకు అమ్మడం ద్వారా గ్రామపంచాయతీకి ఆదాయ వనరులను ఏర్పాటు చేసుకోవాలని, ఆదాయాన్ని పెంచుకునే మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. అలాగే చెన్నూరు పంచాయతీ కార్యాలయాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, చెన్నూరు గ్రామ సర్పంచ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని రాణివనం సమీపంలో గల నాపరాయి పాలిష్ మిషన్ వెనుక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి పేకాట ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేసినట్లు ఎర్రగుంట్ల అర్బన్ పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.52,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తాం

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధి లోని అన్ని గ్రామాలలో కూడా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శైలజ పేర్కొన్నారు. మండల పరిధిలోని రావులపల్లె పంచాయతీ పాటిమీదపల్లె గ్రామంలో త్రాగునీరు అందించే మోటారు కాలిపోయిందని, వాటర్ ట్యాంక్ పైపు బ్లాక్ అయిందని, రావులపల్లె గ్రామంలో వాటర్ ట్యాంక్ పైపు లీకేజీ అవుతుందని రావులపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఫిర్యాదు మేరకు గురువారం రావులపల్లె, పాటిమీదపల్లె గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను పరిశీలి చినట్లు ఏఈ శైలజ తెలిపారు. ఈ సందర్భం గా ఏఈ మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. నీటిట్యాం కుల పరిశీలన కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంట ఉప సర్పంచ్ దుగ్గి రెడ్డి లక్ష్మిరెడ్డి, ఇంజనీర్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్ తరహాలోనే చంద్రబాబు పాలనపై వ్యతిరేకత

విశాలాంధ్ర-వేంపల్లి: మాజీ ముఖ్యమంత్రి జగన్ తరహాలోనే ప్రస్తుత సీఎం చంద్రబాబు పాలనపై వ్యతిరేకత మొదలైందని ఏఐసిసి ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగుడు అన్నది మన సంస్కృతికి వ్యతిరే కం. సప్త వ్యసనాలలో త్రాగుడు ఒకటని మహ భారతం లో విదురదేవుడు అంటాడు. కల్లు మానండోయ్ – కళ్ళు తెరవండోయ్ అని పూజ్య బాపూజీ అన్నారు. రాజ్యాం గంలో 47 వ అధికరణ త్రాగుడును ప్రభుత్వం అరికట్టా లని చెబుతుందన్నారు. తాగుడు ఆరోగ్యపరం గా, ఆర్థికం గా, సామాజికంగా నష్టం. అన్నీ తెలిసి కూడా మద్యం ద్వారా వచ్చే ఆదాయం రాకపోతే ప్రభుత్వాన్ని నడపలే మని ప్రభుత్వ పెద్దలు చెప్పడం శోచనీయం, అవగాహనా రాహిత్యమన్నారు. గుజరాత్‌లో మద్యపాన నిషేధం అమలులో వుంది. ఎక్సైజ్ ఆదాయం లేదు.కానీ జీఎస్టీ 48 శాతం .మన రాష్ట్రంలో రాష్ట్ర సుంకం 11.2 శాతంకాగా, జీఎస్టీ11.4 శాతం మాత్రమే ఉన్నదన్నారు. 10 శాతం మద్యం షాపులు మహిళలు దక్కించుకోవడం మారుతున్న సంస్కృతికి దర్పణం. మద్యం సిండికేట్ల మీద,బెల్టు షాపులు మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి .లేకపోతే పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడుతుందని తెలిపారు.

... కూరగాయల ధరలు

(మొదటి పేజీ తరువాయి) మంటున్నాయి. మార్కెట్లో ఎక్కడ ధరలకు సంబంధించిన పట్టిక కనుచూపుమేరలో కనిపించదు. తూకములోనూ మోసం ఉంటుంది. అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదు ఉల్లి వినియోగదారులకు కన్నీళ్లు తెప్పిస్తుంది. 60 నుంచి 80 రూపాయల అమ్ముతున్నారు. జిల్లాలో నెల రోజులకు పైగా సరుకు మార్కెట్‌కు వస్తుంది. వ్యాపారులు వినియో గదారులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుం టున్నారు. వంకాయలు కిలో 40 నుంచి 50 రూపాయ లు, అల్లం కిలో 100 రూపాయలు, ముల్లంగి కిలో 60 రూపాయలు, బీరకాయలు 50 రూపాయలు, కొబ్బరి కాయ 30 నుంచి 40 రూపాయలు, ఇలా రకరకాలుగా ధరలు పెరిగిపోవడంతో పేద మధ్యతరగతి ప్రజలు కొను గోలు చేయడానికి ఇక్కట్లకు గురవుతున్నా రు. ప్రభుత్వం, అధికారులు ధరలను నియంత్రించి ప్రజలకు మేలు చేకూర్చాలని పేద మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు.

...పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

(మొదటి పేజీ తరువాయి) అభివృద్ధి పనులు చేపట్టి.. పల్లెలకు పూర్వవైభవం తీసుకు రావాలనే ఆలోచనలో కూటమి సర్కార్ తొలి అడుగు వేసిందన్నారు. పల్లె పండుగ పేరుతో కొత్త కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. 'పల్లె పండుగ' వారోత్సవాల్లో భాగంగా రూ 4 వేల 500 కోట్లతో అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టిందని, 30 వేల అభివృద్ధి పనులను చేస్తోందన్నారు. అందులో భాగంగానే రాజంపేట పార్లమెంట్ కేంద్రంలో అన్ని గ్రామ పంచాయతీలలో పల్లె పండగ వాతావరణం నెలకొందన్నారు. అభివృద్ధి కార్యక్రమా లను చేపడుతున్న చంద్రన్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి చమర్తి జగన్మోహన్ రాజుకు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించారు. ఈ కార్యక్ర మంలో చవన వారిపల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు, మాజీ ఆలయ ధర్మకర్త కొవ్వూరు వెంకటేశ్వర్ల నాయుడు, పట్టణ అధ్యక్షులు డి ఆర్ ఎల్ మనీ, సుబ్రహ్మణ్యం నాయుడు, సతీష్ రాజు, మహిళా ఉపాధ్యక్షురాలు వాణి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్ర నాయక్, డి ఈ ముజీబ్, శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు రమణ, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం : కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర- రాయచోటి: వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీ యమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ధర్మం, సత్యం, భక్తి వంటి విలువలకు నిదర్శనం రామాయణమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడులు పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మన సమాజానికి ధర్మం, సత్యం, భక్తి వంటి విలువలను తెలియజేసే రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి సందప్ప, వాల్మీకి సంఘ అధ్యక్షులు భక్తవత్సలం, వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు మూగిరెడ్డప్ప, యోగానంద బాబు, కురబలకోట చిన్నరెడ్డి బోయ, అలాగే ఏఆర్ డిఎస్పీ బి.చిన్నికృష్ణ ఏ.బి.కృష్ణుడు, ఆర్ఐ (అడ్మిన్) వి.జే.రామ కృష్ణ, పోలీసు మోటారు వాహనాల అధికారి (ఆర్ఐ) యం.పెద్దయ్య ఎస్‌బి సీఐలు, టి.వి.సత్యనారాయణ, శంకరయ్య, చలపతి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సింగపూర్ టౌన్షిప్‌లో సెల్ టవర్ అనుమతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం అభి వృద్ధి చెందాలన్నా, ప్రజా సమస్యలు పరిష్కరిం చాలన్న, యువకులైన అధికారులతో సాధ్యమవు తుందని, నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ రెడ్డి తనదైన అభివృద్ధిని అందించగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం కమిషనర్ ఛాంబర్ లోని ఆయనను తన ప్రతినిధి బృందంతో కలసి సాదర స్వాగతం పలుకుతూ, సింగపూర్ టౌన్షిప్ లోని సెల్ టవర్ అనుమతులను రద్దు చేయాలని కోరారు. వివిధ ప్రభుత్వ సంస్థలలో పనిచేసి, పదవి విరమణ పొంది, ప్రశాంతమైన వాతావరణం లో సేద తీరుతున్న వారికి రేడియేషన్ సెల్ టవర్ నిర్మాణం వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవు తాయని, ప్రస్తుతానికి సెల్ టవర్ అవసరం లేతని, పరిసర ప్రాంతం రిమ్స్ లో రెండు టవర్లు ఉన్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అర్పిపి నగర కార్యదర్శి మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అట్లూరులో మద్యం షాప్ ప్రారంభం

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు మండల పరిధిలోని సోమేశ్వ పురం గ్రామానికి సమీపాన కడప బద్వేల్ ప్రధాన రహదారి లోపల లాటరీ విధానం ద్వారా దక్కించుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్త పు. మునిరెడ్డి, తంబల గొంది సర్పంచ్ లోకేశ్వరి పూజా కార్యక్రమం చేపట్టి కమలకూరు గ్రామానికి చెందిన పురోహితుడు రమణమూర్తి, శాస్త్రి స్వామి మంత్రాలతో పూజా కార్య క్రమం చేపట్టడం జరిగింది. అయితే మద్యం షాపు ప్రారంభో త్సవానికి పలువురు ముఖ్య నేతలతో పాటు మద్యం ప్రియులు ఉదయం 9 గంటలకే ఓ ప్రక్క వర్షం పడుతున్నప్పటికీ ఆయా ప్రాంతాల నుంచి వచ్చి వేచి ఉండడం కనిపించింది. మద్యం షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బైరగాని పరమేష్ యాదవ్, బత్తల . వెంకటసుబ్బయ్య లు పాల్గొని తొలి మద్యం బాటలు కొని వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జై కృష్ణారెడ్డి, బోవిల్ల. నర్సారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు పెద్ద మునిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జ్యోతి కృష్ణారెడ్డి,అట్లూరు మాజీ సర్పంచ్ నరసింహులు, ముత్తుకూరు నరసింహారెడ్డి,కాకి రిషికేశవ, గంగాగిరిరాజు, ప్రభాకర్ రాజు, చందువాయి గంగయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నట్లు తెలుస్తుంది.

వర్షం వచ్చిందంటే... రోడ్డు వెతుక్కోవాల్సిందేనా !

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని తుడుమలదిన్నె గ్రామంలోని ప్రజల అవస్థలు వర్షం వస్తే అంతా అంతా కాదు వర్షం వచ్చిందంటే గ్రామంలోని రహ దారిని వర్షపునీటిలో వెతుక్కోవా ల్సిందే గ్రామంలోని రహదారి సమస్యపై ఎన్నోసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షానికి రోడ్డుపై నీరు నిలిచి బురదగా మారడంతో పాటు రోడ్డు దెబ్బతినడం డ్రైనేజీ కాలువలు లేకపోవడం కారణంగా గ్రామస్తులు ముఖ్యంగా వృద్ధులు రహదారిపై నీటిలో నడుస్తూ పడిపోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో రైతులు, గ్రామస్థులు తమ అవసర పనుల నిమిత్తం రహదారిపై నీళ్లలోనే నడుస్తూ ఇబ్బందులు పడుతున్నట్టు పేర్కొన్నారు. తుడుమలదిన్నె గ్రామం ప్రధాన రహదారి మీదుగా మిడుతూరు, అచ్చనపల్లె, గుత్తికొట్టాలు గ్రామాల నుంచే కాక చాపాడు మండలం నుండి కూడా ఖాజీపేటకు రాకపోకలు సాగిస్తుం టారన్నారు. ప్రధానరహదారి గ్రామంలో గుంతల మయంగా ఉండడంతో వాహన దారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రహదారిపై నీరు రోజుల తరబడి నిల్వ ఉండడం వల్ల దుర్వాసన కూడా వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వచ్చిన ప్రతిసారి వారంరోజులపాటు రహదారిపై నీళ్లు నిలబడడంతో గ్రామస్తులు రోగాల బారిన పడటంతో పాటు రోడ్డు ప్రక్కన ఇళ్ళలోని వారు ఇంటి నుండి బయటికి రావాలంటే నీళ్లలో దిగి రావాల్సిందేనని స్కూలు పిల్లలు సైతం బురద నీళ్లలోనే బడికి వెళ్లాల్సి వస్తుందని వాపోయారు. అధికారు లు పరిశీలించి రోడ్డు నిర్మాణం తో పాటు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేసి గ్రామస్తులను ఆదుకోవాల్సిందిగా కోరారు.

రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు రద్దు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: 1,2 వ తరగతులు బోధించు ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ ఎన్ శిక్షణ తరగతులను రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించడాన్ని రద్దు చేయాలని ఎస్ టి ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు అన్నారు. గురువారం కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులను అక్టోబర్ 21 నుండి 26 వరకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ పద్ధతిలో రాష్ట్రంలో తొమ్మిది కేంద్రాలలో ఎంపిక చేసిన ఉపాధ్యా యులకు శిక్షణ ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిందని వాటిని వెంటనే రద్దు చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటసుబ్బ య్య, ఎస్టిఎఫ్ అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు అంకిరెడ్డి పల్లె లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి, జిల్లా సలహాదారులు కిష్టపర్ జాన్ ,జిల్లా కార్యదర్శి లు ఆలమూరి ప్రసాద్ మోహన్ రెడ్డి శ్రీనివాసులు రవిశంకర్ మండల నాయకులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో మారనున్న గ్రామాల రూపురేఖలు

విశాలాంధ్ర - ఖాజీపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రారంభిం చిన పల్లె పండుగ వారోత్సవాలతో గ్రామాల రూప రేఖలే మారనున్నాయని ఖాజీపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఖాజీపేట మండలంలో నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలు గురువారం దుంపల గట్టు, కూనవారిపల్లె, రావులపల్లె, పంచాయతీలలో తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలోభూమి పూజ నిర్వహించారు. కూనవారిపల్లెకు 10 పది లక్షల రూపాయల, రావులపల్లెకు 20 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్లు శంకుస్థాపన చేయడం జరిగింది, అనం తరం కుమ్మరావు పల్లె గ్రామంలో గోకులా న్ని కూడా ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో ఎంపీడీవో దివిజ,పంచాయితీ రాజ్ ఏఈ కృష్ణ ప్రసాద్, గంగవరం ఆది నారాయణ రెడ్డి, ఐ టి డి పి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి , దాసరి శ్రీనివాసులు, మామిళ్ళ కృష్ణారెడ్డి, రెడ్డీర సుబ్బిరెడ్డి, తుపాకుల గంగాధర్ రెడ్డి, తుపాకుల గంగిరెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, ఈ సి రాధా కుమారి ,సుబ్బారావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వాఙ్మయంలో రామాయణం ఆది కావ్యం

విశాలాంధ్ర-వేంపల్లి: భారతీయ వాఙ్మయంలో రామాయణం ఆది కావ్యమని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ప్రశంసించారు. వాల్మీకి మహర్షి జయంతిని గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి పరమ పవిత్రమైన రోజని,మహా కవి వాల్మీకి మహర్షి పుట్టిన రోజని అన్నారు. కవులు కారణ జన్ములు.అటువంటి కవులలో ఆది కవి వాల్మీకి. ఒకరన్నారు. సంస్కృత రామాయణాన్ని 24 వేల శ్లోకాలతో వాల్మీకి మహర్షి రచించారన్నారు. ఇండోనేషి యా, థాయ్ లాండ్,కంబోడియా,మలేషియా,వియత్నాం, లావో స్ తదితర దేశాలలో కూడా రామాయణం ప్రభావం విశేషంగా ఉందన్నా రు. వాల్మీకి కవి మాత్రమే కాదు.ఆయన వేదాంతి, దార్శనికుడు, సంస్కర్త,మార్గ దర్శి కూడా అని తెలిపారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,వినయ్,సుబ్బ రాయుడు,రాజా, వేమయ్యా, నాగ రాజు,వెంకటేష్,మాష్,బద్రి ,రవి, మదార్,పాల్గొన్నారు.

వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలో వర్ష పు నీరు రోడ్లపై నిలబడకుండా, ప్రజలకు అసౌ కర్యం కలగ కుండా తగు చర్యలు తీసుకోవాలనికమిషనర్ మనోజ్ రెడ్డి అధికారులకు ఆదేశం జారీ చేశారు. గురువారం మధ్యాహ్న విసిట్ లో భాగంగా కోటిరెడ్డి సర్కిల్ , కోర్టు వద్ద నుండి ఆర్టీసీ సర్కిల్, వై జంక్షన్ వద్ద నుండి అప్సరా సర్కిల్, చిన్న చౌక్ మరియు కొండాయపల్లి ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. కోటిరెడ్డి సర్కిల్ వద్ద నిర్మించినటువంటి డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి డ్రైన్, రోడ్డు పనులను పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. కోర్టు వద్ద నుండి ఆర్టీసీ సర్కిల్ వరకు నిర్మిస్తున్నటువంటి డ్రైనేజీ పనులను పరిశీలిస్తూ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యత లోపాలు లేకుండా చూసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఆ యొక్క ప్రాంతం నందు నీటిని నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీ రింగ్ బాగా అధికారులకు సూచించారు. వై జంక్షన్ వద్ద నుండి అప్సర సర్కిల్ వరకు జరుగుచున్నటువంటి ఇంజనీరింగ్ పనులను పరిశీలించారు. అనంతరం కొండాయపల్లి ప్రాంతం నందు ఉన్నటువంటి పరిశీలించి కడప నగరం వద్దనుండి వచ్చు వర్షపు నీరు సజావుగా వెళ్ళుటకు తగిన చర్యలు తీసు కోవాల్సిందిగా అధికారులకు సూచించారు.

బిజెపి ఆధ్వర్యంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేటలోని బైపాస్ రోడ్డు నందు గల మహర్షి ఆదికవి వాల్మీకి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నం ద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడు తూ ఆదికవి మహర్షి వాల్మీకి మహోన్నత ఇతిహాసమైన రామాయణ ద్వారా శ్రీరాముని పావన చరితాన్ని మనకు తెలియజేసిన వారి తత్వబోధ మనల్ని మేలైన మార్గంలో ముం దు నడిపించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్ర మంలో వివి రమణ, పట్టుపోగుల ఆదినారా యణ , పి సూర్యచంద్ర, సుబ్రహ్మణ్యం నాయుడు, తోట నగేష్, రమేష్ శ్రీనివాసులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే

"డాక్టర్ రమేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్" లక్ష్యం...

జమ్మలమడుగు పరిసర ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ వైద్య సదుపాయాలు

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సేవలు అందుకుంటున్న ఎందరో పేదలు

ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ వి.రామేశ్వరుడు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి కార్పొరేట్ వైద్యం అందించాలన్న లక్ష్యంతో డాక్టర్ రమేష్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ వి.రామేశ్వరుడు అన్నారు. ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ కర్నూల్, తిరుపతి, కడప, హైదరా బాద్ తదితర పట్టణాలకు ప్రజలు వెళ్లాల్సిన అవసరం లేకుండా జమ్మలమడుగు పట్టణంలోనే మెరుగైన వైద్య సేవలు అత్యాధునిక పరికరాలతో అందిస్తున్నామని తెలిపారు. జమ్మలమడుగు పరిసర ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వసతులతో అనుభవం కలిగిన స్పెషలిస్ట్ వైద్యులచే తమ వైద్యశాల నడుపుతున్నామన్నారు. రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ పథకం సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేద,మధ్యతరగతి గర్భిణీలకు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు తమ రమేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉండడంతో మరి ముఖ్యంగా మహిళలకు కాను పులకు దాదాపు వేల రూపాయలు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. వైద్యరంగం లో సుదీర్ఘ అనుభవం తనకు ఉండ డంతో రోగులను పరీక్షించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగు తుందని అన్నారు.కడప జిల్లాలోనే ప్రథ మంగా తమ హాస్పిటల్ నందు రేడియా లజిస్ట్ ఆధ్వర్యంలో 3డీ/4 డి స్కానింగ్ టెక్నాలజీ పరిక రం ద్వారా గర్భవతుల కు స్కానింగ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సదు పాయం ద్వారా గర్భంలోని బిడ్డ ముఖం, కాళ్లు, చేతులు మరియు అన్ని రకాల అవయవాలు చాలా క్షుణ్ణంగా పరిశీలించవచ్చని ఆయన తెలిపా రు. మా హాస్పిటల్ నందు డాక్టర్. కిరణ్ కుమార్ జన రల్ అండ్ లేపోరోస్కోపి సర్జన్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. డయాబెటాలజిస్ట్ లో కూడా ఆయనకు నైపుణ్యం ఉందన్నారు.గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యసేవలు డాక్టర్.స్వప్న అందిస్తు న్నారని ఆయన తెలిపారు. గర్భసంచి లో ఉన్న లోపాలను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. అలాగే సంతానం లేని వారికి ఐ వి ఐ, ఆ వి ఆర్ ద్వారా ప్రత్యేక చికి త్స చేస్తామన్నారు. డాక్టర్.శిల్ప కంటి వైద్య నిపుణులు కంటి లోని శు క్లాల పోకో మిషన్ ద్వారా కోత లేకుండా లెన్స్ అమర్చబడిన అని తెలిపారు. అత్యాధుని కమైన కంప్యూటరైజ్ మిషన్ ద్వారా కంటిలోని లోపాలను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. డాక్టర్.హరికృష్ణ రేడియాలజిస్ట్ ఆధ్వర్యంలో సిటీ స్కానింగ్ సేవలు అందిస్తున్నామన్నారు. 300 ఎం ఏ డిజిటల్ ఎక్స్ రే మిషన్ ద్వారా చిన్నచిన్న విరిగిన ఎముకలను గుర్తించి రిపోర్టులు ఇస్తున్నామన్నా రు. ప్రత్యేకంగా 10 పడకల ఐసీయూ మరియు వెంటిలేటర్ల సౌకర్యం 24 గంటలు రోగులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రమాదాలు, విష ద్రవాలు తాగినప్పుడు, పాము కాటు తేలు కాటు వంటి అత్యవసర కేసులు అన్ని వేళలా చూడబడును అని ఆయన తెలిపారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

విశాలాంధ్ర-నందలూరు: మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరచి ఆదర్శంగా తీర్చిదిద్ది తానని ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి అన్నా రు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో సర్వ సభ్య సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండల అభివృద్ధి కొరకు ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు సహకరిం చాలని కోరారు. నందలూరు మం డలం నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పుట్టగొడుగుల్లా వెలిసి వస్తున్న మంజూరు కానీ లేఔట్ల విషయంగా , ప్లానింగ్ అప్రూవల్ లేని కమర్శి యల్ రూముల విష యంగా, కన్య కా చెరువు కు చేర వలసిన ప్రధాన పంట కాలువలు కనుమరుగుతున్న నేపథ్యంలో, బస్టాండ్ లో చిన్న జడివానకు కూడా మోకాళ్ళ లోతు నీళ్లు నిల బడుతున్న విషయంగా, వర్షాకా లం విద్యుత్ అంతరాయం మరియు భద్రత విషయంగా, మంచినీటి సరఫరా గురించి, బస్టాండు నాలుగు రోడ్లు కూడలిలో ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్ ని అంతరాయం చేస్తున్న విషయంగా, మండల రైతులు తుఫాను కారణంగా నష్ట పోయిన పంటల దర్శు దరఖాస్తుల విషయంగా, ఆయా గ్రామ పంచాయతీల్లో వీధి కుక్కల స్వైర విహారం విషయంగా, యజమా నులు లేని గోవులు రోడ్డు బ్లాక్ చేస్తూ ఉండటం వల్ల వాటికి గోశా లలకు తరలించాలనే విషయంగా, జ్యోతిరావు పూలే గర్ల్స్ హాస్టల్లోని ట్రాన్సారం భద్రతా విషయం గా, అంబేద్కర్ గర్ల్స్ హాస్టల్ లోని ప్రహరీ గోడ పడిపోయిన విషయం గా , నాగిరెడ్డిపల్లి 3 వెళ్లే దారి మసీదు కమిటీకి సంబం ధించింది దానిని అన్యా క్రాంతులు రియల్ ఎస్టేట్ మాఫి యా కబ్జా చేసుకుని లేఔట్లు వేస్తున్న విష యంగా, మండలంలో విద్యా వాలంటీర్లను దాతలు ముందుకు వచ్చి జీతా లు ఇవ్వాలని విష యంగా వివిధ మండ లాభివృద్ధి కార్యక్రమాల విష యం గా చర్చించడం జరిగినది. ఆయా గ్రామ పంచాయతీల సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు. అనం తరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వ హించారు. సమస్యల ను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో సుజాత మ్మ, జడ్పిటీసీ ఉషా రాణి, వైస్ ఎంపీపీ తుమ్మల భావ న శ్రీధర్ గౌడ్, అనుదీప్, మండల కో ఆప్షన్స్ సభ్యులు కరిముల్లా ఖాన్, మండ లంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు ధన్యవాదాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వాల్మీకి జయంతి నీ రాష్ట్ర పండుగగా ప్రకటించిన మా యువ నాయకుడు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతూ గురువారం నగరం లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి :వికాస్ హరికృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని,ఇది తెలుగుదేశం బీసీ ల కు ఇచ్చిన గౌరవం అని తెలిపారు. గొప్ప మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగ జరపడం సంతోషదాయకమని ఇందుకు సహకరించిన నారా లోకేష్ కు ప్రత్యేక ధన్య వాదాలు తెలపడం జరిగిందన్నారు. కార్యక్ర మంలో 22వ డివిజన్ ఇంచార్జ్ పుట్టబోయిన శ్రీనివాసులు, టిడిపి నాయకులు అనిల్,రాజు,ఉదయ్ పాల్గొన్నారు

చౌదూరులో పల్లె పండుగ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం చౌదూరు గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. చౌదూరు గ్రామములో రూ.15లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా చౌదూరు గ్రామ నాయకులు వీరనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర, వెంకట శివారెడ్డి, నవజీవన్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి, రవిరెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ శ్యాంసుందర్ రాజు, డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏఈ గణేష్, ఎంపీడీఓ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థంగా తనయుడు అన్నదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని ఓల్డ్ కృష్ణానగర్ లో నివాసం ఉంటున్న ఏకగ్రీవ 3వ ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు నూక శివారెడ్డి 4 వ వర్ధంతి సందర్భంగా శివారెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గురువారం మధ్యాహ్నం టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద మహేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి మానవత్వాన్ని చాటుకున్నారు.నూక శివారెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పేదలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సిహెచ్ రమేష్ బాబు,టి అంజనేయులు, కౌలూరి నారాయణ రెడ్డి, విజయమ్మ, వినోద్ కన్న, పెనుగొండ సుబ్బరాయుడు,సెంట్రింగ్ రామచంద్రయ్య తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

మంత్రిని కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: వెలగపూడి రాష్ట్ర సచివాలయం నందు గురువారం నాడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, యువ నాయకులు బచ్చల వీరప్రతాప్‌లు కలిశారు. ఈ సంధర్భంగా ప్రొద్దుటూరులో ఏర్పాటుచేయాల్సిన మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతన ఆధునిక వసతులను ఏర్పాటు చేయాలని చర్చించారు.

18, 27 వరకు రీ సర్వే పైన రెవిన్యూ గ్రామ సభలు



విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని కొన్ని పంచాయితీల్లో జరిగిన భూ సర్వే పైన ఈ నెల 18 నుండి 27 వరకు రెవిన్యూ గ్రామ సభలు సమావేశాలు నిర్వహిస్తామని తాహశీల్దార్ దామోదర్ రెడ్డి తెలిపారు. భూ సర్వే పూర్తయిన పంచాయతీలో ఉన్న గ్రామాల్లో రైతులకు సమస్యలను పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బద్వేల్ ఆర్డిఓ, చంద్రమోహన్ అనుమతితో రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే 18వ తేదీ బుధవాడ, 19వ తేదీ మల్లెపల్లె, 24,26, ముడమాల టీ చౌదరి వారి పల్లె, 29,30, గోడ్ల వీడు, 1, 11, 20, 24, 2, 11, 20, 24 నాగిశెట్టిపల్లె, 7,8,12,13, వరకు, ఎగువ నేలటూరు,12, 13న వరకు రేకలకుంట 14, 16, డి అగ్రహారం, 19, లింగంపల్లె, 20, దిరసవంచ, 21, 22, 23, నర్సింగాపురం, 26, 27, 28, తేదీల వరకు రెవిన్యూ గ్రామ సభలు ఉంటాయని ఎవరైనా అభ్యంతరాలు సమస్యలు ఉంటే రెవెన్యూ సభల దృష్టికి వచ్చి సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, మండల డిప్యూటీ సర్వేయర్ సాంబశివారెడ్డి, రెవెన్యూ సిబ్బంది హాజరవుతారని రైతులు ప్రజలు పాల్గొనాలని వారు తెలిపారు.

పల్లె సీమల ప్రగతే ముఖ్యమంత్రి లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: పల్లె సీమల ప్రగతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లక్ష్యం అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం నియోజకవర్గంలోని కోడూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి పుల్లంపేట పెనగలూరు మండలాలలో కోటి 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, మురుగు కాలవల నిర్మాణాలు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం వంటి మౌళిక వసతులన్నీ సమకూరుస్తామన్నారు.భూమి పూజ చేసిన పనులన్నీ సంక్రాంతి లోపు పూర్తి చేస్తామన్నారు.పల్లె పండుగ కార్యక్రమంతో పల్లె సీమలకు మహర్దశ వచ్చిందన్నారు.ప్రతి గ్రామంలో జరుగుతున్న పనులను వివరాలను ప్రజలందరికీ తెలియజేసేలా సమాచార బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు.అక్టోబర్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కొనసాగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు,పిఆర్ ఏఇ అంజనేయప్రసాద్, పందేటి వెంకటరామరాజు,కొమ్మా శివ,అకేపాటి సుకుమార్ రెడ్డి, తెనేపల్లి చిన్న, ఉడుం శివరామిరెడ్డి,వెలుగు ఏపిఎం పందేటి వసుంధర,ఎపిఓ ఉమామహేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ హరితమ్మ, ఎస్ఐ నవీన్ బాబు, కానిస్టేబుల్ సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బండి భాస్కర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం :ఎంపి అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బండి భాస్కర్ రెడ్డి కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని కడప ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు పెద్ద శెట్టిపల్లెలో నిర్వహించిన బండి భాస్కర్ రెడ్డి పెద్ద కర్మ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి భాస్కర్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీ, నిబద్ధత గల ప్రజా నాయకుడు బండి భాస్కర్ రెడ్డి అని అన్నారు. బండి భాస్కర్ రెడ్డి మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, గత 40సంవత్సరాలుగా ఎలాంటి పరిస్థితులను అయినా ఎదుర్కొని నాలుగు గ్రామాలలో తన పట్టును నిలుపుకుంటూ ప్రజా నాయకుడిగా ఎదిగారని అన్నారు. బండి భాస్కర్ రెడ్డి కుటుంబానికి రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ మార్తల ఓబుల్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెత్తఎత్తున పాల్గొన్నారు.

హైవేపై గుంతలతో ప్రజల అవస్థలు : సిపిఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి వెళ్లే ప్రధాన హైవే రోడ్డుపై బిళ్ళబావుల్లాంటి గుంతలు ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని, అది ఆర్అండ్ బి అధికారులకు ఆనందాన్ని ఇచ్చినట్లు ఉందని సీపీఐ బద్వేలు ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, కేశవ, చెన్నయ్య లు మండిపడ్డారు.విజయవాడ కడప జాతీయ రహదారిలో పోరుమామిళ్ల పట్టణం మొదలుకొని బూరగ మానుపల్లి వరకు అడుక్కో మోకాటి గుంతలు ఉండటం వలన ప్రయాణికులకు ప్రత్యక్షంగా నరకాన్ని చూపిస్తోందన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణం నుండి బూరగమానుపల్లి వరకు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్దులు, పిల్లలు ఇబ్బందులు అన్నిఇన్ని కావన్నారు. గర్భిణీలు ప్రసవించే పరిస్థితి రోడ్డు పైనే ఉన్నదని ఆర్ అండ్ బి అధికారులు పై మండిపడ్డారు. ప్రతిరోజు విజయవాడ రాజధాని అమరావతికి వెళ్లే దారి కావడంతో ప్రతినిత్యం వేల వాహనాలు వెళ్తుంటాయి. అలాంటిది రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణి కులకు నరకం చూపిస్తున్న రోడ్డును పట్టించుకోకుండా గాలికి వదిలివేయటం ఏమిటని వారుప్రశ్నించారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారినా అధికారులలో మాత్రం నిర్లక్ష్యం మారలేదని అందుకే రోడ్లదుస్థితి దయనీయంగా మారిందన్నారు. 25కొట్లతో పోరుమామిళ్ల రోడ్డు నిర్మాణము మొదలు పెట్టి అరకొరగా ఇష్టమొచ్చినట్లు త్రవ్వి పడేసి, ఏమి తెలియనట్లు కాంట్రాక్టర్లు ఇంట్లో కూర్చున్నారని మండిపడ్డారు. రోడ్లభవనాల శాఖాధికారులు రాజకీయ నాయకులు ఇచ్చే కమీషన్లుతో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారన్నారు. చినుకు పడితేచాలు రోడ్లు చేపల చెరువులుగా మారుతున్నాయన్నారు. గుంతల్లో ప్రయాణికులు నడుస్తూ కింద పడడం కాళ్ళు చేతులు విరగడం ఆసుపత్రిలో బెడ్ల పైకి చేరడం ఆనవాయితీగా వస్తోంద న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు.

మల్లికార్జునకు నివాళులు అర్పించిన

ప్రభుత్వ పాలిటెక్నిక్ సిబ్బంది

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో కాంట్రాక్ట్ వర్కు షాప్ అటెండెంట్‌గా పనిచేస్తూ ఆకస్మిక మరణం పొందిన ఉమా మల్లికార్జున దేవరాయులుకు ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. దాదాపు 15సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తూ ఈ నెల 14వ తేది ఆకస్మికంగా మరణించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జె.అశోక్ బాబు మాట్లాడుతూ మల్లికార్జున సౌమ్యుడని, కరెంట్ పని చాలా చక్కగా చేసేవాడని, వారు లేని లోటు పూడ్చడం ఎవరికైనా కష్టమని, వారి సేవలను కొనిఆడారు. కళాశాల సిబ్బంది మాట్లాడుతూ అతనితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకొని కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల విభాగాపతులు, సిబ్బంది, ఆఫీసు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆఫీసు సిబ్బంది, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతనంగా మద్యం షాపు ప్రారంభం

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లెపల్లె పరిధిలో నూతనంగా మద్యం షాపును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మద్యం షాపు యజమాని పూజ శివయ్య యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని లాటరీ ద్వారా అనుమతి ఇవ్వడంతో ఇటీవల జిల్లాలో జరిగిన మద్యం టెండర్ ద్వారా లాటరీతో ప్రభుత్వం అనుమతి కల్పించడంతో బ్రహ్మంగారిమఠం మండలంలోని షాప్ నెంబర్, 29 123 మల్లేపల్లి సమీపంలో నూతన మద్యం షాపులు ప్రారంభించారు. ప్రస్తుతం మద్యం రేట్లు పాత రేట్లతోనే అమ్మకాలు ఉంటాయని త్వరలో మద్యం రేట్లు తగ్గుతాయని వారు తెలిపారు. కార్యక్రమంలో వెల్లటూరి, సాంబశివారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి, స్థానిక సర్పంచ్ భర్త నారాయణ యాదవ్, ఆవుల దస్తగిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-కొండాపురం: జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు ఆధ్వర్యంలో ముద్దనూరు మండలం మంగపట్నం నందు గల మానసిక వికలాంగుల ఆశ్రమం నందు ఉన్నవారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అంతేకాకుండా పార్టీ అధికారంలో లేని సమయంలో భూపేష్ రెడ్డి నియోజకవర్గ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన వెంట పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ఇలాంటి సేవా కార్యక్రమాలు కూడ చేపడుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుండటంతో పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత వచ్చిన పుట్టినరోజు వేడుకలను ఆయన అనుచరులు పెద్దఎత్తున జరుపుకున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, శంకర్ రెడ్డి, పి.వి నరసింహారెడ్డి, అరుణ్‌కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బుజ్జి, బాబుల్ రెడ్డి, నారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి, రామాంజల్ రెడ్డి, అంకిరెడ్డి, శేఖర్ రెడ్డి, రామమునిరెడ్డి, మాధవ రెడ్డి, బాలనాగిరెడ్డి, పవన్‌కుమార్ రెడ్డి, రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు పద్మజ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వాల్మీకి మహర్షి సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకాలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఆదికవి వాల్మీకి మహర్షి సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకమని యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి అన్నారు. వైవియూ పరిపాలన భవనంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి వి సి ఆచార్య కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన వాల్మీకి రామాయణాన్ని భారతీయులు ప్రామాణికంగా తీసుకుంటారన్నారు."ప్రపంచంలో నదులు, పర్వతాలు ఉన్నంత కాలం రామాయణం చదువుతారు తెలిపారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని వివరిస్తూ ముఖ్యమైన విషయాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో హ్యుమానిటీస్ డీన్ ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య చంద్రఓబుల రెడ్డి, ఆచార్య వి రామకృష్ణ, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

నేషనల్ హైవే భూ సర్వేలపై రైతులతో కలిసి

భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం : డిప్యూటీ కలెక్టర్

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : మండలంలోని నేషనల్ హైవే రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులకు అవార్డు ద్వారా పరిశీలన చేసి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి పేర్కొన్నారు. గురువారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ దామోదర్ రెడ్డితో కలిసి నేషనల్ హైవే రోడ్డుకు భూములు కోల్పోయిన రైతులతో కలిసి చర్చించారు. మల్లెపల్లె, పలుగురాళ్లపల్లె పాపిరెడ్డి పల్లె, భూములు కోల్పోయిన రైతులతో చర్చించారు. ప్రస్తుతం భూములు కోల్పోయిన రైతులకు అవార్డు కాపీలు పరిశీలనతో భూ రికార్డు చేసి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భూమి కోల్పోయిన రైతుకు న్యాయం చేయాలని ప్రజల ముందుకు వచ్చామని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కూడా క్షుణ్ణంగా పరిశీలన చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన కూడా ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే పరిశీలనకు వచ్చామన్నారు. జరుగుతున్న నేషనల్ హైవే పనులను రైతులు అడ్డుకోవద్దని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కలిసి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి, స్థానిక సర్పంచ్ భర్త నారాయణ యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు ముదుమాల పోలిరెడ్డితో కలిసి ప్రజల పక్షాన భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని రెండు లక్షల ఖాతాలో పడిన వారికి కూడా డబ్బులు వచ్చే విధంగా డీకే భూములు కోల్పోయిన వారికి కూడా న్యాయం చేయాలని అధికారులతో చర్చించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మేకల రత్నకుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు భూములు కోల్పోయారని వారికి అధికారులు న్యాయం చేయాలని సన్న చిన్నకారు రైతులే భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని అవసరమైతే రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, మండల డిప్యూటీ సర్వేయర్ సాంబశివారెడ్డి, రెవెన్యూ సిబ్బంది,రైతులు తెలుగుదేశం పార్టీ, నాయకులు సాంబశివరెడ్డి, సుధాకర్ యాదవ్, వైయస్సార్ సిపి యూత్ లీడర్ విజయభాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. గురువారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కొత్తపల్లె సర్కిల్‌లో గల వాల్మీకి విగ్రహానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు పి.ఆంజనేయులు, సెక్రటరీ కొమెర్ల రామగోపాల్, సంజీవరాయుడు, నాగసురేష్, వెంకటసుబ్బయ్య, గురవయ్య, బ్రహ్మానాయుడు, పెన్నానగర్ బాలాజి, రామానాయుడు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రధాన కాలువ పూడికతీత పరిశీలన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సుందరాచార్యుల వీధి ప్రధాన కాలువ పూడిక తీత పనులను మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పరిశీలించారు. గురువారం సుందరాచార్యుల వీధి ప్రధాన కాలువలో ప్రొక్లెయిన్ ద్వారా పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ నూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆశ్వీయుజ పూర్ణిమ సందర్భంగా ప్రాత: కాలము నుండి స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు ఉదయం ఆరు గంటలకు విశేషముగా గోపూజ, గణపతి నవగ్రహా, ఉపగ్రహా, ఉపదేవత చండీ మహా హోమములు దేవాలయంలో ఘనంగా జరిగాయి. ఆలయ ఈఓ. కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందంతో అద్భుతంగా కార్యక్రమాలు పూర్తి చేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పెద్దశెట్టి పల్లె గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.10లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రసాద్ రెడ్డి, హనుమంత రెడ్డి, గంగాధర్, వెంకటసుబ్బయ్య, డీఈ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పీజీలో మొదలైన స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో నేరుగా ప్రవేశాలు గురువారం ప్రారంభమయ్యాయి. ప్రవేశాల సంచాలకులు(డి ఓ ఏ) డాక్టర్ లక్ష్మీప్రసాద్ మొదలైన ప్రవేశాలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 25 కోర్సులకు గాను ఏపీపీజీసెట్- 2024 అర్హత సాధించిన అభ్యర్థుల వారి సర్టిఫికెట్లను డాక్టర్ వి రామకృష్ణ, డాక్టర్ ఎన్ గణేష్ నాయక్ పరిశీలించారు. ఈ ప్రవేశాలు ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతాయని డి ఓ ఏ డైరెక్టర్ తెలిపారు.

డైలీవేజ్ వర్కర్లను కొనసాగించాలి

కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి నిరసన ధర్నా

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో కరోనా సమయం నుంచి కొనసాగు తున్న శానిటేషన్ విభాగంలో కంటిన్జెంట్, డైలి వేజ్ వర్కర్లను 4-10-2024న నెం 559 గల కడప నగరపాలక స్టాండింగ్ కమిటీ యందు తీర్మానం చేసి 17-10-2024 నుంచి నిలిపివేయాలని ఆదేశాలను నిరసిస్తూ కార్మికులందరిని కొనసాగించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగ సుబ్బారెడ్డి ,జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్ లు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలు పణంగా పెట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడిన కార్మికుల పట్ల ఇలా వ్యవహరించడం సరైనది కాదన్నారు. పాలక ప్రభుత్వాలు, అధికారులు రాజకీయ వేధింపులు పాల్పడడం బాధాకర మన్నారు. జనాభాకను గుణంగా కార్మికులను పెంచాల్సింది పోయి తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులందరికీ పని భద్రత కల్పించి ఆప్కాస్ లో చేర్చి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌక ర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిఆర్ఓ గంగాధర్ గౌడ్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి మద్దిలేటి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కేసి.బాదుల్లా, అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తారక రామారావు కోశాధికారి వెంకటాద్రి ఉపాధ్యక్షులు కంచుపాటి జాన్, చంద్ర మేలంగి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర మదనపల్లె : శ్రీఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం నీరుగట్టు వారిపల్లి మార్కెట్ యార్డ్ నందు వాల్మీకి సంఘం ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వాల్మీకి జయంతి వేడుకలకు ముఖ్య అతిథి లుగా విచ్చేసిన మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ భాషా చేతుల మీదుగా పూజలు,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, బీజేపీ నాయకులు నారద రెడ్డి,బండి ఆనంద్, గుడ్ విల్ కంప్యూటర్స్ అజయ్,బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్,ఎంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్ర,బహుజన సేన వ్యవస్థపకులు చందు,చేనేత సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు,యాదవ సంఘం రెడ్డెప్ప,వడ్డెర సంఘం ఇ.గంగ రాజు,మాజీ సైనికుల సంఘం నాయకులు కంచర్ల శ్రీనివా సులు నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమల మ్మ్రి) తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని, వాల్మీకుల సమస్యలు ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. .ఈ కార్యక్రమం లో వాల్మీకి సంఘం నాయకులు సద్దల జయసింహా,వలసల మంజునాథ్, నరసింహులు, పురప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా 'భూపేష్' జన్మదిన వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెదేపా అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి జన్మదిన వేడుక గురువారం ఎర్రగుంట్ల ప్రాం తంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మరికొం దరు వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టా రు. ఆయా కార్యక్రమాలలో ఎస్.జగదీశ్వర్‌రెడ్డి, ఎస్.సంజీవ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, కొండారెడ్డి, యోహాన్, బండి శంకర్‌రెడ్డి, విజయేంద్ర, తుమ్మలపల్లె గంగాధర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి, శ్రీకృష్ణ దేవరాయలుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - రాజంపేట: రఘువంశ తిలకుడైన రాము ని చరిత్ర ను సంస్కృత భాషలో రామాయణంగా రచించి వాల్మీకి మహర్షి ఆదికవిగా, ఆంధ్ర విష్ణువు ఆదేశా నుసారం ఆముక్తమాల్యదను రచించి శ్రీకృష్ణదేవరాయలు రాజకవిగా వాసికెక్కారని తెలుగు భాషా సంరక్షణ సమితి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గురువారం సాయంత్రం రాజంపేట పట్టణం జవళీ బజారులో గల సరస్వతీ విద్యా మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి, శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి కార్యక్రమాలను తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, రాజంపేట మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బి.వి. నారాయణరాజు తదితరులు వాల్మీకి మహర్షి శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటాలకు పూలమాలవేసి అంజలి ఘటించారు. తమిళనాడులోని విల్లుపుత్తూరులో గల ఆలయ పూజారి కూతురు మొదట తాను దాల్చి తర్వాత స్వామికి పూలమాలను అర్పించే అపర భక్తురాలు చివరకు శ్రీరంగనాథుని వివాహమాడి స్వామిలో ఐక్యమైనటువంటి ఆండాళ్ గోదాదేవి కథే ఆముక్తమాల్యద అని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడూరు గౌరీ, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటికి ఆంధ్ర రత్న గౌరవం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అవేర్నెస్ సొసైటీ అర్పిత సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్య ములో జరుగనున్న 24వ ఆత్మీయ పురస్కారాల ప్రధానోత్సవములో వైఎస్ఆర్ కడప జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షుడు,ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్‌కు విఐపి విభాగము క్రింద ఆంధ్రరత్న గౌరవ పురస్కారం ఇవ్వనున్నారు. విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రెస్ క్లబ్ నందు 21/10/2024 న ఈ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో టీటీడి మాజీ జె ఈఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి లక్ష్మి కాంతం ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వివిధ రంగాలలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించిన వారికి ఆంధ్ర రత్న పేరుతో సత్కారాలు ఉంటాయని నిర్వాహకులు విజయకుమార్ ఆహ్వాన పత్రములో తెలియచేశారు.విఐపి విభాగము క్రింద రెండు పురస్కారాలు మాత్రమే ఉండగా అందులో ఒకటి విశాఖపట్నం కు చెందిన అరుణ్ కుమార్ కు మరొకటి డాక్టర్ శంకర్ కు రావడము విశేషము.డాక్టర్ శంకర్ పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి విద్యార్థులకు రాయలసీమ వ్యాప్తంగా వ్యక్తిత్వ వికాసము నైపుణ్యము నాయకత్వ లక్షణాలు జాతీయ సమైక్యత గురించి ప్రేరణ ఉపన్యాసాలు ఇవ్వడము వలన ఈ పురస్కారము అందింది. ఇతను గతములో ఆసియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ మరియు రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి దైవిక రంగమందు డాక్టరేట్ ,న్యూఢిల్లీ కళానిలయం వారిచే స్వర్ణ నంది, తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయమందు సనాతన ధర్మ సారధి బిరుదు కూడా పొందివున్నారు.తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నందు కూడా శంకర్ పేరు నమోదు అయినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మిట్స్‌లో వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము వారు బీయింగ్ కెరీర్ రెడీ ఇన్ ది న్యూ ఏ.ఐ డ్రైవెన్ వరల్డ్ అను అంశము పై వర్క్‌షాప్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికా లోని అట్లాంటా లో గల జార్జియా సిటీ లోని జిపి గ్లోబల్ టెక్నాలజీ కనెక్షన్ లో ప్రిన్సిపల్ ఆర్ డి ఇంజనీర్ గా పనిచేస్తున్న డాక్టర్ జూల్లీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక మరియు రవాణాతో సహా అనేక పరిశ్రమలలో గేమ్-ఛేంజర్‌గా నిరూపించబడింది అని, రొటీన్ టాస్కలను ఆటోమేట్ చేయగల సామర్థ్యంతో మరియు నిజ-సమయ విశ్లేషణను అందించే సామర్థ్యంతో, త్వరగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలకు అవసరమైన సాధనంగా మారుతోంది అని అన్నారు. వివిధ రంగాల్లో ఏఐ ని స్వీకరించడం ద్వారా ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, మెకానికల్ ఇంజనీర్ల పాత్ర గతంలో కంటే చాలా కీలకంగా మారింది అని అన్నారు. ఏఐ మెకానికల్ ఇంజనీర్లకు పరిశ్రమను విప్లవాత్మకంగా మార్చడానికి సాధనాలు మరియు పద్ధతులను అందించింది అని, డిజైన్ మరియు ప్రోటోటైపింగ్ నుండి తయారీ మరియు నిర్వహణ వరకు, మెకానికల్ ఇంజనీరింగ్ రంగంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది అని అన్నారు. మెకానికల్ ఇంజి నీరింగ్‌లో ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోంది మరియు ఇది రాబోయే సంవత్సరాల్లో ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు చేస్తుందని, ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఏఐ యొక్క భవిష్యత్తు ఆశాజనకంగా ఉంది అని, శక్తితో పనిచేసే యంత్రాలు మానవ సామర్థ్యానికి మించిన పనిని చేయగలవు అని, భారీ మొత్తంలో డేటాను విశ్లేషించడం మరియు భవిష్యత్తు ఫలితాలను అంచనా వేయడం వంటివి ఇందులో సాధ్యమని ఆయన అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ చదవడం వల్ల అనేక కెరీర్ అవకాశాలు లభిస్తాయి అని, మెకానికల్ ఇంజనీర్లు ఆటోమోటివ్, ఏరోస్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్ మరియు రోబోటిక్స్‌తో సహా అనేక రకాల పరిశ్రమలలో పని చేయవచ్చు అని అన్నారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, డాక్టర్ అనంత రామన్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చూపరులను ఆకర్షిస్తున్న జలపాతం

విశాలాంధ్ర-రామాపురం: ఇటీవల కురుస్తున్న వర్షాలకు రామాపురం మండలంలోని గువ్వల చెరువు ఘాట్ రోడ్ లోని మొదటి మలుపు సమీపంలో కొండపై నుంచి జలపాతం రావడంతో ఆకర్షణీయంగా మారింది ఈ జలపా తాన్ని చూడటానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలే కాకుండా ప్రయాణికులు ఉత్సా హంగా తమ వాహనాలను ఆపి చూడ టం విశేషంగా మారింది. ఈ జలపా తం నాలుగు రోజులపాటు క్రింద ఉన్న గువ్వలచెరువుచెరువు తూర్పు భాగంలో ఉన్న చెరువుకునీళ్లు చేరుకుంటాయి. ఆ చెరువు లేకి నీళ్లు రావడంతో చెరువు ఆయకట్ట దారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-లింగాల: రైతులకు సమా చార హక్కు చట్టం 2005పై లింగాల వ్యవసాయాధికారి రమేష్ అవగాహన కల్పించారు. లింగాల రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు, రైతు సేవా కేంద్రం సహాయకులకు సమా చార హక్కు చట్టం గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార చట్టం 6,7 ప్రకారం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు అడిగిన సమాచారాన్ని నెల రోజులలో ఇవ్వాల్సి ఉందన్నారు. అలాగే ఖరీఫ్ 2024 ఈ పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ కోసం గ్రామ సభ నిర్వహించి ప్రదర్శించారు. జాబితాకు సంబంధించి రైతులకు ఎవరైనా అభ్యంతరం ఉంటే తెలియజేయాలన్నారు.

వైన్‌షాపును ప్రారంభించిన బిటెక్ రవి

విశాలాంధ్ర-కడప: పులివెందుల పట్ట ణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయరెడ్డి వైన్‌షాపును గురువారం పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవి ప్రారంభించారు. కార్యక్ర మంలో మద్యం దుకాణం యజమాని అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.